తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
20 జూలై 2026

# రైతు కంట కన్నీరు



- వాన మబ్బులు వెలవెలా , రైతన్న విలవిల
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- సాగుకు కరువైపున నీరు
- వాన పడక కర్షకుడికి పాట్లు తప్పవా..?

**మెదక్, జులై 19(జనంసాక్షి):** సాగుకు సన్నద్ధమైన రైతు వాన లేక విలవిల పోతున్న రైతు . అన్నమో రామచంద్రా అని మొరపెట్టుకున్న.... కనుకరించని వరుణుడు.. సాగుకు తప్పవా తిప్పలు అన్నట్టు రైతు విలవిల పోతున్నారు. నారు పోసి నాటుకు వచ్చిన సగం కాలం గడిచే సమయానికి కూడా వాన రాక సాగకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి . నిండు వానకాలానికి కూడా ఎండలు భగవంతున్నాయి . భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి . వరి నాట్లు వేసిన పంట పొలాలు నీరందక ఎండిపోతున్నాయి . సాగుకు బోర్ల కాడ తప్ప.. కాల్వ కింద సాగుకు రైతన్న ఎదురుచూపు . మేఘాలు కమ్మకోవు .. వానలు రావు అన్న సందేహంలో కర్షకుడు .?

హవేలీ ఘనపూర్ మండలంలోని పోచారం ప్రాజెక్టు ఆధారంగా పంట పొలాలను సాగు చేసే రైతులకు నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . ప్రాజెక్టులు మైదానం తప్ప నీరు ఎక్కడ కనిపించకుండా పోయింది. వరుడు ఎప్పుడు వరిస్తాడు... ప్రాజెక్టును ఎప్పుడు నింపుతాడు అన్నట్టు ఎదురుచూస్తున్నారు రైతులు . ప్రాజెక్టు కింద 19540 ఎకరాలకు పైగా ఎకరాల భూములు ఆయకట్టు కింద వరి సాగుకు ప్రాజెక్టు ప్రాణాదారం . ఈ ప్రాణాధారంమే డెడ్ స్టోరేజ్ కి చేరడంతో రైతుకు సాగు కష్టమని చెప్పొచ్చా... ప్రాజెక్టు నీటి సామర్థ్యం 1.820 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.103 టీఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉంది . ప్రస్తుతం అలముకున్న ఎండలు , గాలి ద్వారా నీరు ఇంకా అడుగంటే ప్రమాదంలో ఉంది . ప్రాజెక్టు కింద సాగు కోసం రైతన్న , నారు కోసం నాటు కోసం ఎదురు కాపులు కాస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే రైతులు వర్షం కోసం



ఆకాల్సిందేల ఉంది. వర్షం ఎప్పుడు వచ్చినో పంట ఎప్పుడు వేసేనో అన్నట్లుగా ఉంది.

మెదక్ మండలంలో 17750 ఎకరాల వరి సాగుకు ఉన్నాయి రాయని చెరువు ప్రాజెక్టు మరియు కొంటూరు లలో నీరు లేక రైతులు విలవిల వాడిపోతున్నారు బోర్ల వద్ద నీరు గ్యాప్ ఇచ్చుకుంటా పోయడం మరియు ఈ గాలికి పారిన పొలం ఇంకిపోవడంతో రైతులకు ఏం చేయాల తోచని స్థితిలో ఉన్నారు దీనివలన చెరువు పలు గ్రామాలలో బోరు బావుల వద్ద గత కొన్ని రోజుల కింద కురిసిన వర్షానికి నాటు వేయగా.... ఇప్పుడు ఎండ తీవ్రతకు నీరు అందక ఎండిపోతున్నాయి. తొందరపడి ఆగమయ్యానా అన్న ఆలోచనలు మిగిలిపోయిన కర్షకుడు. భూగర్భ జలాలు కూడా అడుగంటు తున్నాయి. పలు గ్రామాల్లో నీరందక వాటర్ ట్యాంకర్ల ద్వారా ప్రజ లకు గ్రామ పంచాయితీ అధికారులు నీటిని అందిస్తున్నారు.

## 20వ తేదీ నాటి
## గ్రీవెన్స్ హెల్ప్ డెస్క్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ బ్యూరో, జులై 19(జనంసాక్షి):** ప్రతీ సోమ వారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతున్న నేపథ్యం లో ఈ నెల 20వ తేదీన జరిగే ప్రజావాణి కార్యక్రమం హెల్ప్ డెస్క్ ద్వారా దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 20వ తేదీన సోమవారం ఉమ్మడి జిల్లా మంత్రివర్యుల సమావేశం సంగారెడ్డిలో ఉన్నం దున జిల్లా కలెక్టర్‌తోపాటు వివిధ శాఖల అధికారు లందరూ సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో సమా వేశానికి హాజరు కావాల్సి ఉన్నందున . అధికారులు అందుబాటులో ఉండరు ఆరోజున జరగాలిసిన గ్రీవెన్స్ దరఖాస్తులని హెల్ప్‌డెస్క్ ద్వారా స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ముస్లిం మత పెద్దలు వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు



**సంగారెడ్డి, జులై 19 (జనంసాక్షి):** జిల్లాలో వర్షాలు సరిగా కురవక రైతులు, మూగజీవాలు, ప్రజలు ఇబ్బంది పడు తున్న నేపథ్యంలో వర్షాలు కురవాలని సంగారెడ్డి పట్టణంలో ముస్లిం లు మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు ఆదివారం నిర్వహించారు సంగారెడ్డిలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షఫీ హాఫీజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్ద హాఫీజ్ ఖారీ అబుల్ రజాక్ నేతృత్వంలో మత పెద్దలు కలిసి సామూహికంగా నమాజ్ చేసి వర్షాలు పడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ను వేడుకున్నారు. వర్షాలు లేక పంటలుఎండిపోతున్నాయని, చెరువులు, కుంటలు ఎండిపోయి మూగజీవాలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. దైవ ప్రార్థనలతో వర్షాలు కురిసి జిల్లాలోని ప్రజల, రైతుల, మూగజీవాల కష్టాలు తీరాలని ఆకాంక్షించారు. ఈ ప్రార్థనల కార్యక్రమంలో మత పెద్దలు తాహిర్ అన్సారి, హాఫీజ్ అక్రమ్, స్థానిక కౌన్సిలర్లు నవాజ్, అన్వర్, ఆమీర్, ఖాజా,గౌస్, జుబేర్, మోయిజ్, పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విష సర్పాల పట్ల అన్నదాతలు జర జాగ్రత్త

- వానాకాలంలో పొంచి ఉన్న ప్రమాదం
- విషపురుగులతో ప్రాణాంతకం
- ముందు జాగ్రత్తతోనే భద్రం

**జడ్చర్ల, జూలై 19 (జనంసాక్షి):** వానాకాలం మొదలవ్వగానే పంట పొలాలు, ఖాళీ స్థలాలు గడ్డి మొక్కలతో చిత్తడిగా మారి నీటి మడుగులు పెరుగుతాయి. ఈ క్రమంలోనే కప్పలు బయటకు రావడం, వాటిని వేటాడేందుకు విష సర్పాలు సంచరించడం పరిపాటిగా మారుతుంది. పొలాలు, పొదలు, గడ్డి వాముల వద్ద పనిచేసే రైతులు, కూలీలు అప్రమత్తంగా లేకుంటే పాము కాటుకు గురై ప్రాణాపాయంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాములు గుడ్లను పొదిగి పిల్లలను చేసే కాలం కూడా ఇదే కావడంతో, పొలాల్లో వీటి సంచారం అధికంగా ఉంటుంది.

**పాము కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**



రాత్రి వేళల్లో పొలాల్లో తిరిగే వారు, అక్కడే నిద్రించే వారు తప్పనిసరిగా టార్చిలైట్ వెంట ఉంచుకోవాలి. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. పాములు ఘాటైన వాసనలను భరించలేవు కాబట్టి పెట్రోల్, కిరోసిన్, వెల్లుల్లి వంటి వాటిని పాములు ఉండే చోట ఉపయోగించాలి. ముఖ్యంగా గడ్డి వాములు, పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు మోకాళ్ల వరకు ఉండే రబ్బరు బూట్లు, చేతులకు రబ్బరు తొడుగులు ధరించాలి. ఇళ్లు, కార్యాలయాలు, పాఠశాలల వద్ద పొదలు లేకుండా చూసుకోవాలి.

**పాము కాటు వేస్తే.. ఏం చేయాలి?**



పాము కాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందకుండా ధైర్యం చెప్పాలి. కాటు వేసిన భాగం పైన తాడు, గుడ్డ పీలికతో గట్టిగా కట్టి, పదునైన బ్లేడుతో గాయం చేసి రక్తం బయటకు వచ్చేలా చేయాలి.

బాధితుడిని నడిపించకుండా, పరిగెత్తించకుండా వెంటనే వైద్యశాలకు తరలించాలి. పాము కాటు వేసిన వ్యక్తి అంతకుముందు ఏమైనా ఆహారం తీసుకుంటే, మరో జీవి కాటు వేసినప్పుడు విషం ప్రభావం కొంత తగ్గే అవకాశం ఉంటుంది. నాటు మందులు, మంత్రాల వంటి మూఢనమ్మకాలను నమ్మి సమయం వృథా చేయకుండా, తక్షణమే వైద్యం అందించడమే ప్రాణరక్షణకు ఏకైక మార్గం.

**అత్యవసర చికిత్స కోసం 108 సేవలు...**



పాము కాటుకు గురైనప్పుడు సమయం వృథా చేయకుండా తక్షణమే స్పందించడం ప్రాణాలను కాపాడుకోవడానికి అత్యంత ముఖ్యం. ప్రస్తుతం 108 అంబులెన్స్‌లలో పాము కాటుకు ఉపయోగించే యాంటీ స్నేక్ వీనం (యాంటీసెరం) మందు అందుబాటులో ఉంది. కాబట్టి, ప్రమాదం జరిగిన వెంటనే 108 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలి. అంబులెన్స్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని అవసరమైన చికిత్సను అందిస్తారు, కాబట్టి మూఢనమ్మకాలు లేదా నాటు వైద్యం జోలికి వెళ్లకుండా వారి సేవలను వినియోగించుకోవడం ఎంతో ఉత్తమం..

# పండుగలతోనే ఐక్యత, సంప్రదాయాలే మన మూలాలు

• మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి





**జడ్చర్ల, జూలై 19 (జనంసాక్షి):** తెలంగాణ సంప్రదాయ పండుగలు, ఆచారాలు మన మూలాలను గుర్తు చేస్తాయని, ప్రజలందరినీ ఏకం చేయడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావి గడ్డలో ఆదివారం బొడ్రాయి మరియు బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, పల్లెలు, పట్టణాల్లోని ఆలయాల అభివృద్ధికి, సంప్రదాయాల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిమ్మబావి గడ్డ ప్రజల ఐక్యతను అభినందించిన ఆయన, అమ్మవారి ఆశీస్సులతో కాలనీ వాసులంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పండుగ వేడుకలు స్థానికులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయని, భక్తిభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిమ్మబావి గడ్డ కాలనీ వాసులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి

• కురుమిద్ద సర్పంచ్ పులగూర్ల కృష్ణారెడ్డి



**కల్వకుర్తి,జూలై 19,(జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కురుమిద్ద గ్రామ సర్పంచ్ పులగూర్ల కృష్ణారెడ్డి కోరారు. ఇప్పటికీ కొంతమంది రైతులు నమోదు చేయించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, వారు ఇక ఆలస్యం చేయకుండా రేపు ఉదయం 10 గంటల నుంచి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో యూరియా బుకింగ్‌తో పాటు పలు ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానంగా ఉండనున్నందున ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, సిబ్బంది సహకారంతో నమోదు ప్రక్రియ నిర్వహిస్తారని, గ్రామంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పులగూర్ల కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కోమటికుంట BLAకు సన్మానం



**లింగాల, 19, జూలై (జనంసాక్షి):** లింగాల మండలం, కోమటికుంట: ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ యస్ ఐ ఆర్ కార్యక్రమంలో బూత్ నెం. 227 మరియు 228 పరిధిలో 85 శాతం పనిని విజయవంతంగా పూర్తి చేసి మండల స్థాయిలో మూడో స్థానం సాధించిన సందర్భంగా కోమటికుంట గ్రామ బీఎల్‌వోలు జి. కాశీం, ఎస్. సుదర్శన్‌ను ఘనంగా సన్మానించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలు అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని, అదేవిధంగా అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్ గ్రామ సిబ్బందికీ బియల్‌వో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన బీఎల్‌వోలు తమకు సహకరించిన ఎన్నికల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మండల సిబ్బంది, శివాజీ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జావెలిన్ దినోత్సవానికి జిల్లా జట్టు ఎంపిక

• రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్‌కు 150 మందితో ఎంపికలు..
• ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు




**కల్వకుర్తి, జులై 19,(జనంసాక్షి):** 5వ జాతీయ జావెలిన్ దినోత్సవం,1వ తెలంగాణ రాష్ట్ర కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్ కోసం నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలు ఆదివారం కల్వకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 150 మందికిపైగా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు.

వచ్చే నెల 7న హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల కోసం అండర్--6, 8, 10, 12 కిడ్స్ విభాగాలతో పాటు అండర్--14, 16, 18, 20 విభాగాలు, పురుషులు--మహిళల అథ్లెటిక్స్ ఈవెంట్లకు ఎంపికలు నిర్వహించినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు.జిల్లా స్థాయి ఎంపికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు బాలాజీ సింగ్ ఠాకూర్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు డాక్టర్ సోలపోగుల స్వాములు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ చిత్తరి శ్రీనివాసులు,జీడిపల్లి సర్పంచ్ అంజి, నాయకులు సంతు యాదవ్, జమ్ముల శ్రీకాంత్, శివ, భాస్కర్, దున్న భాస్కర్,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అంజయ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, పీఈటీలు రాజేందర్, భాస్కర్, మల్లేశ్, జ్యోతి, క్రీడాకారుల తల్లిదండ్రులు లక్ష్మణ్, పద్మజ, పాండు, మాలేకా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కాళికా మాత ఆలయ నిర్మాణానికి భాజపా నేత విరాళం



**ఖిల్లా గణపురం, 19, జులై (జనంసాక్షి):** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కాళికామాత ఆలయం నిర్మాణం కోసం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిసాల సాయినాథ్ ఆదివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు రూ.51 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. కాళికామాత ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆలయాలు భక్తి సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల నాయకులు సిరిసాల సాయినాథ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్, నాయకులు బాలాంజనేయులు గౌడ్, ఆశన్న, సత్యనారాయణ, రామచందర్, వెంకటేష్, శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కమ్మరి ఆంజనేయులు చారి, పులేందర్ చారి, వెంకటేష్, రమేష్, బ్రహ్మ చారి, ఆచారి, శ్రీనివాసులు, సిద్దు, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిలో ఏల్‌నినోపై చైతన్యం



**మెదక్, జులై 19 (జనంసాక్షి):** మెదక్ మండలంలోని మాచవరం గ్రామంలో రైతులకు మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్‌కు చెందిన వ్యవసాయ విద్యార్థులు ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటిపొదుపు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులు మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, సజ్జ, రాగి, పెసర, మినుము, కంది, శనగ, వేరుశెనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం వల్ల వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవచ్చని వివరించారు. అలాగే నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పావని దుర్గ, లక్ష్మీ ప్రసన్న రెడ్డి, ప్రియాంక, హితశ్రీ, రక్షిత, పూజిత రెడ్డి, పావని, శ్రేయ రెడ్డి, రమ్య, రష్మిక, నిహారిక పాల్గొన్నారు. రైతులు విద్యార్థుల సూచనలను ఆసక్తిగా విని తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

## వర్షం కోసం కృష్ణానది జలాలతో పడమటి ఆంజనేయ స్వామికి జలాభిషేకం



**మక్తల్, జూలై 19 (జనంసాక్షి):** వర్షాలు పడి పంటలు మంచిగా పదాలని, భూగర్భ జలాలు పెరిగి బోరు బావులలో నీరు సమృద్ధిగా రావాలని బిజ్వార్ గ్రామస్థులు కృష్ణ మండల కేంద్రము సమీపంలోని కృష్ణానది నీళ్ళు భజనలు చేసుకుంటూ తీసుకొని వచ్చి బిజ్వార్ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి కి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం చేసి వర్షాలు బాగా పడాలని ప్రార్థించారు. ఈ సంవత్సరం వర్షాలు లేక అన్ని పంటల మొలకలు ఎండిపోతున్నాయి కావున వాన దేవుడు కరుణించి వర్షాలు కురిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు నర్సింహా చారి, వేణుగోపాల చారి, గ్రామస్థులు హెచ్. నర్సింహా, వెంకప్ప గౌడ్, ఉప్పు ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, మహేష్ గౌడ్, వాకిటి శివ కుమార్, సి.అశోక్, చిన్న నర్సింహా, యం. ఆంజనేయులు, తాయప్ప, మాల హన్మంతు ,కిష్టప్ప, ఉప్పు ఆంజనేయులు, యల్.చిన్న రాజు,హన్మి రెడ్డి, తులిసి దాస్, సీతా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్ల బోనాల పండుగలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి, జూలై 19 (జనంసాక్షి):** ఆశాడమాసం సందర్భంగా సంగారెడ్డి ఎఫ్‌అర్‌ఎస్ ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించిన కుమ్మర్లు అశాడ మాసం సందర్భంగా ఆదివారం సంగారెడ్డి పట్టణంలో బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. ఆనవాయితీగా ఎఫ్అర్ఎస్ ఎల్లమ్మ తల్లి కి కుమ్మర్లు తొలి బోనం సమర్పించారు. ఐబి నుండి మొదలుకుని ఎల్లమ్మ గుడి వరకు బోనాలను ఊరేగించారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఈ బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆశాడమాసం అత్యంత పవిత్రమైన మాసం అన్నారు. ఆశాడ మాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న ఆచారం అన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు శైలేష్ రెడ్డి, కృష్ణ, అశ్విన్, కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలం, కుమ్మరి సంఘం పెద్దలు, సతీష్ కుమార్, శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం... ప్రజల సంక్షేమ అభివృద్ధి కోరే ప్రభుత్వం

- **తెలంగాణ రాష్ట్ర కల్లుగీత డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ కేశం.నాగరాజు గౌడ్**



**అమరచింత, జూలై 19 (జనంసాక్షి):** మున్సిపాలిటీ కేంద్రంలోని ఆదివారం నాడు ఇండియన్ పెట్రోల్ బంక్ నందు మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కల్లుగీత డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బి ఆర్ యస్ పాలించి వారు ఏమీ అభివృద్ధి చేశారు మేము రెండున్నర సంవత్సరాల్లో మక్తల్ అభివృద్ధిపై చర్చకు రండి అని మాజీ ఎమ్మెల్యేకు విసి రారు మక్తల్ కు 1400 కోట్లతో అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్ వాళ్లు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం సరైనది కాదు అని ఆయన అన్నారు ఆత్మకూరు అమరచింత మండలాలకు 358 కోట్లు మంజూరు చేసాం. అభివృద్ధి జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ పార్టీలో ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే పార్టీ ఉల్లంఘనకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు సూపర్ ఫాస్ట్ కెనాల్ నుండి నీటిని తరలిస్తుంటే మీరు చూస్తూ ఏమి చేశారు.

ఎలక్షన్ అప్పుడే రాజకీయాలు ఎలక్షన్ తర్వాత అభివృద్ధిపై దృష్టిసారించిన మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఎన్నికల అప్పుడు చెప్పిన వాగ్దానాల కంటే ఎక్కువగా అభివృద్ధి చేసిన తర్వాతే మేము ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగటానికి వస్తాం మా ప్రభుత్వం వచ్చాక 70 వేల జాబులు వేసాము మీరు ఒక్క నోటిఫికేషన్ అయినా వేశారా కేటీఆర్ అధికారంలోకి వచ్చి సీఎం కావాలని కలలు కంటున్నాడు అది జరగదు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ జింక సువర్ణ అమరచింత మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి వనపర్తి జిల్లా కార్యదర్శి ముదిరాజ్ రమేష్ పట్టణ అధ్యక్షులు రవి కాంత్ రవి యాదవ్ కోఆప్షన్ సభ్యులు తోఫిక్ డేవిడ్ మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్ పామ్ రెడ్డి పల్లి వెంకటయ్య మోహన్ రెడ్డి బీస్ రెడ్డి జగన్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం



**నాగర్‌కర్నూల్, జూలై 19 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. తెలుగు, కెమిస్ట్రీ, జువాలజీ, డెయిరీ సైన్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో బోధించేందుకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ ఉత్తీర్ణులై కనీసం 55 శాతం మార్కులు (ఎస్సీ,ఎస్టీలకు 50 శాతం) సాధించిన వారు అర్హులని తెలిపారు. నెట్, సెట్ లేదా పీహెచ్‌డీ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 21(మంగళ వారం) న మధ్యాహ్నం 12 గంటలలోపు నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు.

# విశ్వబ్రాహ్మణుల ఐక్యత, అభ్యున్నతికి కృషి చేయాలి

- **విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్ర వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్పగిరి**



**జడ్చర్ల, జూలై 19 (జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులను ప్రోత్సహించేందుకు ఉన్నత పదవులు పొందిన విశ్వబ్రాహ్మణులు వారి అభ్యున్నతికి ముందడుగు వేయాలని విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్ర వ్యవస్థాపకులు, చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వి. కృష్ణమాచారిని (విశ్వబ్రాహ్మణ) మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగిరి శాలువాతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విశ్వబ్రాహ్మణుల ఐక్యత, సంక్షేమం కోసం అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాంప్రదాయ చేతివృత్తుల సాధికారత, నైపుణ్యాభివృద్ధి, సంక్షేమం కోసం తమ సంస్థ కృషి చేస్తోందని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. చేతివృత్తుల వారికి ఆర్థిక, విద్యాపరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భవిష్యత్తులో నాలెడ్జ్ సెంటర్ ద్వారా చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా చర్చించారు. అంతకుముందు విశ్వనాథుల పుష్పగిరిని కృష్ణ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం మునగంటి త్రినాశ్ చారీ, టెక్నికల్ వింగ్ ఇంచార్జ్ నల్లనాగుల శ్రీమాన్ ఆచార్య, జడ్చర్ల అసెంబ్లీ కన్వీనర్ దేవోజు మహేష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పెషల్ ఫేజ్ అడ్మిషన్లు ప్రారంభం



**మద్దూరు, జూలై 19 (జనంసాక్షి):** మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల కోసం ఉన్నత విద్యాశాఖ స్పెషల్ ఫేజ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మేరకు జూలై 20 నుంచి 26వ తేదీ వరకు రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజుతో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కళాశాలలో బి.ఏ., బి.కాం., బి.ఎస్సీ కోర్సుల్లో ఇంకా కొద్ది సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు వెంటనే స్పందించి నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన, పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన విద్యా వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఇప్పటివరకు డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు ఈ స్పెషల్ ఫేజ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉన్నత విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని ప్రిన్సిపాల్ బి. కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధిపై సర్పంచుల ఆత్మీయ సమావేశంలో చర్చ



**మనపాడు, జూలై 19(జనంసాక్షి):** అమరవాయి గ్రామ సర్పంచ్ పి. హుస్సేన్ గారు. గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీల బలోపేతానికి సర్పంచులు సమిష్టిగా కృషి చేయాలని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు.స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**కొల్చారం, జూలై 19 (జనంసాక్షి):** కొల్చారం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2,24,000 విలువైన చెక్కులు మంజూరయ్యాయని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ తెలిపారు.

నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి కృషితో ఈ చెక్కులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, లబ్ధిదారులు సకాలంలో సాయి కృష్ణ గార్డెన్‌కు చేరుకుని కార్యక్రమంలో పాల్గొనాలని నాగులగారి మల్లేశం గౌడ్ కోరారు.

# నియోజకవర్గంలో ఒక్క ఓటు మిస్ కావద్దు

- **కాంగ్రెస్ బిఎల్‌ఏలకు, నాయకులకు జగ్గారెడ్డి, నిర్మల ఆదేశం**
- **సర్ ప్రక్రియ అమలు తీరుపై సమీక్షించేందుకు కాంగ్రెస్ బిఎల్‌ఏ లు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి, నిర్మల అత్యవసర సమావేశం**





**సంగారెడ్డి, జులై 19 (జనంసాక్షి):** సంగారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు మిస్ కాకుండా కాంగ్రెస్ బిఎల్వో లు, నాయకులు జాగ్రత్తలు తీసుకోవాలని జగ్గారెడ్డి ఆదేశించారు. గత నెల రోజులుగా అమలవుతున్న సర్ ప్రక్రియ పై ఆదివారం సంగారెడ్డి పట్టణం లోని క్లాసిక్ గార్డెన్స్ లో కాంగ్రెస్ బిఎల్‌ఏ లు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి, నిర్మల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సర్ ప్రక్రియ కు ఇంకా పది రోజుల గడువు మాత్రమే ఉండటం తో ఆదివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ ముఖ్య నేతలతో జూమ్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు.

ఈ నేపథ్యంలో సంగారెడ్డి లో ఆదివారం సాయంత్రం బిఎల్‌ఏలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సంగారెడ్డి నియోజకవర్గం లోని 282 బిఎల్‌ఏ లతో ఒక్కొక్కరితో జగ్గారెడ్డి ముఖాముఖి గా మాట్లాడారు. ఇప్పటి కి ఎన్ని ఫారాలు పంపిణీ చేశారు, ఇచ్చిన ఫారాల్లో ఎన్ని తిరిగి వచ్చాయి, ఇంకా ఎన్ని రావాల్సి ఉంది అని అడిగి వారి నుండి సమాచారం తీసుకున్నారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్ లు సర్ ప్రక్రియ పై దిశా నిర్దేశం చేశారని, వారి ఆదేశాల మేరకు ప్రతీ ఒక్క బిఎల్‌ఏ లు స్వయంగా తమ వార్డు పరిధి లోని ప్రతీ ఇంటికి వెళ్ళాలని, ఏ ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా ప్రతీ ఓటు నమోదు జరిగేలా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు సంగారెడ్డి నియోజకవర్గం లో 66.67% ఓటరు నమోదు పూర్తయిందని, గడువు పది రోజులు ఉన్నప్పటికీ రానున్న ఐదు రోజుల్లో మొత్తం ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు. మూడు రోజుల తర్వాత మరొకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తానని ఆలోపు దాదాపు పూర్తయ్యేలా పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మ చైర్మెన్ ప్రభు, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనాలి



**కేటీదొడ్డి, జూలై 19(జనంసాక్షి):** రైతులు తమ పంటల కోసం కొనుగోలు చేసే విత్తనాలు, పురుగుమందులు, ఎరువులను తప్పనిసరిగా ప్రభుత్వ లైసెన్స్ పొందిన అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి వై. రాజవర్ధన్ రెడ్డి సూచించారు. కలూర్ తిమ్మన్ దొడ్డి మండల కేంద్రంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను ఆయన ఆదివారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా దుకాణాల్లోని నిల్వలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డీలర్లు విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో ప్రభుత్వ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. రైతులకు విక్రయించే ప్రతి వస్తువుకు పక్కా బిల్లులు జారీ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు తాము కొనుగోలు చేసే ప్రతి ఉత్పత్తికి సంబంధించి డీలర్ల నుండి తప్పనిసరిగా కొనుగోలు బిల్లు (రశీదు) అడిగి తీసుకోవాలని అవగాహన కల్పించారు. బిల్లు కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో ఏదైనా సమస్య వస్తే రైతులకు కొనుగోలు ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులందరూ నాణ్యమైన ఉత్పత్తులనే వినియోగించాలని, సాగు విధానాల్లో వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలను, సలహాలను పాటించి ప్రయోజనం పొందాలని ఈ సందర్భంగా రాజవర్ధన్ రెడ్డి కోరారు.

# ప్రతిఒక్కరు భక్తిపై అవగాహన ఉండాలి



**కేటీదొడ్డి, జూలై 19 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సద్గురు శ్రీధర్ శర్మ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని టీచర్ గోవిందు 41వ ఆరాధన కార్యక్రమాన్ని భక్తులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోటకద్ర దత్తపీఠం శ్రీధర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికపై భక్తులకు ప్రవచనాలు చేశారు. గ్రామంలోని ఉదయం నుండి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులందరికీ పీఠం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు ఉన్నారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ 'బెస్ట్ డాక్టర్ అవార్డు' అందుకున్న డా.గంజి శివకృష్ణ

- ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా సత్కారం



**ఉప్పునుంతల, జూలై 19 (జనంసాక్షి):** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320A (2026-27) ఆధ్వర్యంలో నిర్వహించిన **"బెస్ట్ డాక్టర్ అవార్డ్స్-2026"** కార్యక్రమంలో ఉప్పునుంతల గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. గంజి శివకృష్ణ ప్రతిష్ఠాత్మక "బెస్ట్ డాక్టర్ అవార్డు" అందుకుని సత్కారం పొందారు. ఈ అవార్డును అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అందజేసి, వైద్యరంగంలో డా.గంజి శివకృష్ణ అందిస్తున్న సేవలను అభినందించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయన చూపుతున్న అంకితభావం, సేవా దృక్పథం ప్రశంసనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా.గంజి శివకృష్ణ మాట్లాడుతూ, ఈ అవార్డును తనపై ఉంచిన నమ్మకానికి గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

- అర్ధ తులం బంగారం ఉంగరం, రూ.51 వేల నగదు స్వాధీనం
- కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహీనుద్దీన్





**కొల్చారం, జూలై 19 (జనంసాక్షి):** కొల్చారం మండల పరిధిలోని నాయిని జలాల్‌పూర్ గ్రామంలో ఈ నెల 6వ తేదీన జరిగిన ఇంటి దొంగతనం కేసును కొల్చారం పోలీసులు ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాయిని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన నాయిని రాయన్న (62) ఇంటికి గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ప్రవేశించి బంగారు ఉంగరం, నగదు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఏడుపాయల టీ జంక్షన్ వద్ద కొల్చారం పోలీసులు ఎస్ఐ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో నాయిని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన దుబ్బ గళ్ల అలియాస్ నిరుడి కృష్ణ (43) ప్రయాణికుల ఆటోలో మెదక్ వైపు వెళ్తుండగా పోలీసులు ఆపి విచారించారు.

అతని సమాధానాలపై అనుమానం రావడంతో పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా, నాయిని రాయన్న ఇంట్లో దొంగతనం చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి అర్ధతులం బంగారం ఉంగరం, రూ.51 వేల నగదును పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం నింది తుడిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం మెదక్ జేఎఫ్‌సీఎం కోర్టుకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**అమీన్పూర్, జూలై 19 (జనంసాక్షి):**
మద్యం మత్తులో కారును జాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిగూడ సర్వీస్ రోడ్లో చోటుచేసుకుంది. అమీన్పూర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం నిజాంబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం మునిపల్లి గ్రామానికి చెందిన ముసుగు సందీప్ (29) పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఉండే స్నేహితుడు సాయినాథ్ రెడ్డి వద్దకు వచ్చాడు. శనివారం రాత్రి 11 గంటలకు సమయంలో బొల్లారం వైపు నుండి చిట్కుల్ వైపు వెళుండగా గండిగూడ వద్ద నిస్సాన్ కారు టీజీ15బీబీ0483 గలదాని డ్రైవర్ రామాపురం కార్తీక్ రెడ్డి మద్యం మత్తులో అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీకొట్టాడు.

ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడిన ముసుకు సందీప్ తో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతన్ని మమత హాస్పిటల్కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కారు డ్రైవర్ రామపురం కార్తీక్ రెడ్డిని పరిశీలించగా మద్యం తాగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య పోచమ్మ-ఎల్లమ్మ బోనాల వేడుకలు

- వర్షాలు సమృద్ధిగా కురిసి.. రైతులకు పంటలు బాగా పండాలని ద అమ్మవార్లకు ప్రత్యేక ప్రార్థనలు



**బెజ్జంకి,జూలై 19,(జనంసాక్షి):** మండల కేంద్రంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ,నల్ల పోచమ్మ,ఎల్లమ్మ, సవుడలమ్మ దేవతల బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు బండి రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో సంప్రదాయం ప్రకారం పోచమ్మ,నల్ల పోచమ్మ,ఎల్లమ్మ,సవుడలమ్మ,లక్ష్మీ నరసింహస్వామి వారికి బోనాలు సమర్పించి,మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పంటలు బాగా పండాలని,గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు బండి రమేష్ యాదవ్ తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలను తలపై ఎత్తుకొని డప్పు చప్పుళ్ల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,నైవేద్యాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.

# శుభం ఫంక్షన్ హాల్‌లో పేకాట గుట్టురట్టు.. తొమ్మిది మంది అరెస్ట్

- మెరుపు దాడితో జూద స్థావరాన్ని ఛేదించిన పోలీసులు..
- నగదు, మొబైల్ ఫోన్లు, పేకాట ముక్కలు స్వాధీనం



**కల్వకుర్తి,జూలై 18,(జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు మెరుపు దాడి నిర్వహించి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ-2 రాజేందర్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం దాడి చేపట్టింది. పోలీసులు వచ్చిన విషయం గమనించిన జూదరులు తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, ముందస్తు వ్యూహంతో మోహరించిన సిబ్బంది వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు.పంచుల సమక్షంలో మూడు ముక్కల పేకాట ఆడుతూ పెద్ద మొత్తంలో నగదుతో జూదంలో పాల్గొంటున్న తొమ్మిది మందిని రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన వారిలో కల్యాణ్‌నగర్‌కు చెందిన ఆంద్రె రవి,దాసర్ల శ్రీను, పద్మశ్రీనగర్‌కు చెందిన ఆంద్రె భరత్, జేపీనగర్‌కు చెందిన పత్లావత్ సికందర్,పత్లావత్ లస్కర్, ఇందిరానగర్‌కు చెందిన కంతు బాలచందర్‌రావు, కోట్ర గ్రామానికి చెందిన కలూరి కుమార్, తిలక్‌నగర్‌కు చెందిన కాకమాని కిశోర్,వాసవినగర్‌కు చెందిన పత్లావత్ రఘు ఉన్నారు.ప్రాథమిక విచారణలో నిందితులు గత కొన్ని రోజులుగా శుభం ఫంక్షన్ హాల్‌ను కేంద్రంగా చేసుకుని పేకాట నిర్వహిస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి నగదు, మొబైల్ ఫోన్లు,పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి,ఈ జూద నెట్‌వర్క్ వెనుకమరెవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ దాడుల్లో కల్వకుర్తి ఎస్సై,2రాజేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఉద్యోగాలు ఇయ్యనోళ్లు నిరుద్యోగుల గురించి మాట్లాడం విడ్డురం

- **మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**



**నంగునూరు, జూలై 19,(జనంసాక్షి):** ఉద్యోగాలు ఇయ్యనోళ్లు నిరుద్యోగుల గురించి మాట్లాడం విడ్డురంగా ఉందని నంగునూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాద గిరి విమర్శించారు. ఆదివారం నంగునూర్‌లో విలేకరులతో మాట్లాడారు. కేటీర్ అనే ఓ తోడేలు ఇవాళ మేకతోలు కప్పుకొని మాట్లాడుతే నమ్మేవాళ్ళు లేరని తెలియ జేశారు. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్లు ఇచ్చి ప్రశ్న పత్రాలను జిరాక్స్ సెంటర్లలో పల్లీ బఠాణీల మాదిరిగా అమ్ముకుని వందలాది కోట్ల రూపాయలు సంపాదించుకున్నావు తప్పితే.. ఆ పరీక్షలు పూర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలనే ఆలోచన నీ కుటుంబానికి వచ్చిందా అని ప్రశ్నించారు.

మీ యెలుబడిలో తెలంగాణా నిరుద్యోగుల, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా ఆలోచించారా? వారిని అసలు మనుషుల్లా చూశారా? మానవీయ కోణంలో చూశారా?" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆనాడు కవితను, వినోద్‌ను ప్రజలు తిరస్కరిస్తే వెంటనే ఉద్యోగాలు ఇచ్చారని, కానీ, తెలంగాణ బిడ్డల గురించి ఒక్కనాడైనా ఆలోచించారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చిందని గుర్తు చెశారు.ప్రజాపాలన ప్రభుత్వం నిరుద్యోగుల తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ నియామక పత్రాలిచ్చాం.

మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డంకులన్నీ తొలగించి గ్రూప్-1 నిర్వహించామని పేరొకన్నారు. ఇప్పుడు కెసిఆర్ కుటుంబన్ని నమ్మే పరిస్థితులు తెలంగాణా లేవని ఈ చిల్లర రాజకీయం బంద్ చేసుకోవాలని సూచించారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయం ఆశ్రమంలో ఉచిత వసతికి బాలురు దరఖాస్తు చేసుకోండి

- **ఈనెల 26వరకు దరఖాస్తు చేసుకోవాలి**



**నాగర్‌కర్నూల్, జూలై 19 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ ఆశ్రమంలో విద్యార్థులకు ఉచిత వసతి కొరకు నాగర్ కర్నూల్ లో 2026-27 సంవత్సరంలో చదువుతున్న బాలుర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆశ్రమ నిర్వాహకులు ఎలిమే ఈశ్వరయ్య, దొడ్ల నారాయణరెడ్డిలు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో 2026-27 ఈ విద్యా సంవత్సరంలో 8వ తరగతి నుండి డిగ్రీ ఫైనల్ ఇయర్ వరకు నాగర్ కర్నూలు లో ఈ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నేటి నుండి ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. బాలుర విద్యార్థులకు ఉచితంగా భోజనం, వసతి, జ్ఞానేశ్వర దేవాలయ ప్రాంగణంలోనీ ఆశ్రమం లో ఉచిత వసతి కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఆధార్ కార్డు, బోనఫైడ్, ఫోటో తో కూడిన బయోడేటా ఫామ్ తో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9885177982, 9441303182లలో సంప్రదించాలన్నారు.

## రాష్ట్ర కార్యవర్గంలో కొంకి వెంకటేష్‌కు చోటు

- **శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో, జులై 19 (జనంసాక్షి):** వనపర్తి నియోజకవర్గంలోని గోపాల్పేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొంకి వెంకటేష్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంలో జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు.

ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో, ప్రజా సేవా దృక్పథంతో ఎంతోకాలంగా పనిచేస్తున్న ఆయనకు ఈ పదవి దక్కడం అభినందనీయమని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు ఎస్సీ విభాగం అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. కొంకి వెంకటేష్‌కు లభించిన ఈ గౌరవం వనపర్తి నియోజకవర్గానికి, ముఖ్యంగా గోపాల్పేట మండల కాంగ్రెస్ శ్రేణులకు గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు.

భవిష్యత్తులో పార్టీ మరిన్ని ఉన్నత బాధ్యతలు అప్పగించి, ప్రజాసేవలో మరింత ఉన్నత



స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూలై 19 (జనంసాక్షి):**

నాగర్‌కర్నూల్ జిల్లా పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో 2026-27 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు ఒక ప్రకటనలో తెలిపారు.బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ), వాణిజ్యశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్, పాల శాస్త్రం (డెయిరీ సైన్స్), ఆంగ్లం, ఆరోగ్య సంరక్షణ నిర్వహణ (హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్), రాజకీయ శాస్త్రం, తెలుగు విభాగాల్లో అతిథి అధ్యాపకుల



నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు విద్యార్హతల ధృవపత్రాలు, మార్కుల మెమోలు, అనుభవ ధృవపత్రాలు మరియు ఇతర సంబంధిత పత్రాలను జతచేసి జూలై 20, 2026 సాయంత్రం 4 గంటలలోపు కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ విద్యలో సాధారణ అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలని తెలిపారు.

సంబంధిత సబ్జెక్టులో పీహెచ్‌డీ, నెట్, స్లెట్ లేదా సెట్ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. అలాంటి అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీ అర్హత కలిగిన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు అదనపు వెయిటేజ్ కల్పించనున్నట్లు తెలిపారు.అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు కోరారు.

## ఆశన్‌పల్లి గ్రామంలో ఘనంగా టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ




**నారాయణపేట, జూలై 19(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా దామర్‌గిద్ద మండలం ఆశన్‌పల్లి గ్రామంలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోయిడె నర్సింహా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

కార్యక్రమం ప్రారంభానికి ముందు ఆశన్‌పల్లి మాజీ సర్పంచ్ మన్యం కొండప్ప గ్రామాభివృద్ధికి అందించిన విశిష్ట సేవలను స్మరించు కుంటూ ఆయన చిత్రపటా నికి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలనికోరుతూ హాజరైన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలందరూ ఒక నిమిషం మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశయ సాధన కోసమే టి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు.పార్టీ అధినేత్రి కే.కవిత నేతృత్వంలో పాంచజన్యం స్ఫూర్తితో ముందుకు సాగుతుందని తెలిపారు.దిన దినానికి టి ఆర్ ఎస్ కు ప్రజల్లో ఆదర ణ పెరుగుతున్నదని అన్నా రు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు పల్లెబండ నర్సిములు, శివశంకర్, నరేష్, నారాయణ రెడ్డి, ఆటో రమేష్, వెంకట్రాంలు గౌడ్, లాలప్ప, అశోక్, పకీరప్ప, ఖాజీపురం వెంకటప్ప, బీషప్ప తదితర వివిధ మండలాలు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో ముగిసింది.

## ఆపదలో అండగా కుర్మిద్ద సర్పంచ్ పులగుర్ల కృష్ణారెడ్డి

- **మృతుల కుటుంబాలు, అనారోగ్య బాధితులకు సొంత నిధులతో ఆర్థిక చేయూత**



**కల్వకుర్తి, జూలై19, (జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలంలోని కురుమిద్ద గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు కురుమిద గ్రామ సర్పంచ్ పులగూర్ల కృష్ణారెడ్డి తన సొంత నిధులతో ఆర్థిక సహాయాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల మృతి చెందిన లాల్కోట యాదయ్య కుటుంబానికి రూ.5 వేల రూపాయలు, గుండెమోని మల్లేష్ కుటుంబానికి రూ.5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న చంటి వెంకటయ్య కుటుంబానికి రూ.2 వేల రూపాయలు,పడకల్లు లక్ష్మమ్మకు రూ.2 వేల రూపాయలు చొప్పున తక్షణ ఆర్థిక చేయూత అందించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ పులగూరల కృష్ణారెడ్డి మాట్లాడుతూ,,గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నట్లు తెలిసిన వెంటనే తన వంతు సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తానని తెలిపారు.కష్టసమయంలో ఒకరికి ఒకరు తోడుగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు క్లిష్ట సమయంలో అండగా నిలిచినసర్పంచ్ పులగూరల కృష్ణారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చిలివేరి బాలరాజు,నాయకులు కొప్పు సురేష్,సైదుల్ గౌడ్, కాలే సాయిలు,కాలే రాఘవేందర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందిన పోలీస్ అధికారి శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

- **సేవలు మరువలేనివని ప్రశంసలు**



**బెజ్జంకి, జూలై19, (జనంసాక్షి):** బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో గత ఐదు సంవత్సరాలుగా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ, కల్లేపల్లి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వీపీఓ)గా విశేష సేవలందించిన కోడి శేలా శ్రీనివాస్ సాధారణ బదిలీలో సిద్దిపేట్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్ర మంలో మండల వడ్డెర యూత్ అధ్యక్షుడు దండ్ల రాము,హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య,హెడ్ కానిస్టేబుల్ రమేష్ తదితరులు శాలువాతో సత్కరించి శ్రీనివాస్ అందించిన సేవలను కొనియాడారు.విధి నిర్వహణలో ఆయన క్రమశిక్షణ, ప్రజలతో స్నేహపూర్వక వ్యవహారం ఆదర్శప్రాయమని పేర్కొంటూ కొత్త బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం కల్లేపల్లి గ్రామంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ బిగుల్లా మోహన్,ఉపసర్పంచ్ శేషి వినీత్ గౌడ్,పాలకవర్గ సభ్యులు పబ్బతి శ్రీధర్,వేదిరే సతీష్,కోరుకొప్పుల రంజిత్,బుర్ర చందు తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ బిగుల్ల మోహన్ మాట్లాడుతూ విపిఓగా కల్లేపల్లిలో శ్రీనివాస్ చేసిన సేవలు మరువ లేనివని అన్నారు.ముఖ్యంగా గ్రామ యువత కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గంజాయి,మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎప్పటికప్పుడు మోటివేషన్ కార్యక్రమాలు చేపట్టారని,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో చైతన్యం కల్పించడంలో విశేష పాత్ర పోషించారని కొనియాడారు.

# ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శిగా నాగరాజు నియామకం



**టేక్మాల్, జులై 19 (జనంసాక్షి):** ఏఐసిసి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో డిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా మాసనగారి నాగరాజు నియమితులు అయినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో కమిటీలో కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎస్సీ డిపార్ట్‌మెంట్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు కావెంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులందరికీ ఓటే లక్ష్యం..

- పుల్కల్ మండలంలో 75 శాతం సర్ ప్రక్రియ పూర్తి
- తహసీల్దార్ కృష్ణ




**పుల్కల్, జూలై 19 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ (ప్రత్యేక ఓటరు నమోదు) కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పుల్కల్ మండల తహసీల్దార్ కృష్ణ తెలియజేశారు. ఆదివారం మండలంలోని బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను సేకరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. సెలవు రోజైన బిఎల్ఓలు, పంచాయతీ కార్యదర్శులు,రెవెన్యూ సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వప్రక్రియను కొనసాగిస్తున్నారన్నారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదుకాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పుల్కల్ మండలంలో సుమారు 75 శాతం ప్రక్రియ పూర్తయిందని,మిగిలిన ప్రక్రియను మరో వారం, పదిరోజుల్లో పూర్తి చేయనున్నట్లు చెప్పారు. ప్రజలు బీఎల్‌వోలతో సహకరించి అవసరమైన వివరాలు అందించి,తమ పేర్లు ఓటరు జాబితాలో సరిగా నమోదయ్యేలా చూసుకోవాలని తహసీల్దార్ కృష్ణ విజ్ఞప్తి చేశారు.

# వర్షాల కోసం కప్పల పెళ్లి..

- గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు....



**ఝరాసంగం, జూలై 19(జనంసాక్షి):** మృగశిర కార్తె,ఆరుద్ర కార్తె గడిచి, పునర్వసు కార్తె గడుస్తున్న ఎండలు తీవ్రంగా మండిపోతుండటంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వరుణుడి కటాక్షం కోసం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామంలో ఆదివారం సంప్రదాయబద్ధంగా కప్పల పెళ్లి నిర్వహించారు. గ్రామంలోని రైతులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో రెండు కప్పలను కొత్త రోకలికి దారంతో కట్టి, నీటితో అభిషేకం చేశారు. అనంతరం పసుపు, కుంకుమ, వేపకొమ్మలతో అలంకరించి,తాళిబొట్టు కట్టి పూలదండలు వేసి వివాహం జరిపించారు. అనంతరం బాజాభజంత్రీల నడుమ కప్పలను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువు వద్ద గంగమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పిండి వంటలు, పోలేలు వంటి వంటలతో నైవేద్యాలు ఏర్పాటు చేసి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్థులు, రైతులు వరుణదేవుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన ఖిల్లా యువకులు



**ఖిల్లా ఘనపురం,19, జులై (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ కార్యకర్తలు నడిమింటి శ్రీనివాసులు ఆదివారం వనపర్తి భాజపా జిల్లా కార్యాలయంలో యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిసాల సాయినాథ్ మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ ఆధ్వర్యంలో ఖిల్లా యువ నాయకులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం రాష్ట్ర యువ నాయకులు సిరిసాల సాయినాథ్ మాట్లాడుతూ దేశ నలుమూల రాష్ట్రాలలో భాజపా ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి నీ చూసి యువకులు బి జెపి పార్టీ లోకి వస్తున్నారని రాబోవు శాసన సభ ఎన్నికల లో వనపర్తి లో బి జె పి జెండా ఎగరడం కాయం అని అందుకు నియోజకవర్గం లో అన్ని గ్రామాల మండలాల నుండి భాజపా కు రోజు రోజుకు ఆదరణ పెరుగుతుంది అని అన్నారు నేడు పార్టీ లోకి వచ్చిన యువకులకు అన్ని విధాల వారికి అందుబాటులో ఉంటామని పార్టీలో త్వరలో సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా సాయినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు చిట్యాల రామచందర్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి సత్యనారాయణ,బెస్త యాదగిరి,బండారి రాజు,నడిమింటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపూర్ లో 410 స్వచ్ఛభారత్

తూప్రాన్ జులై 19(జనంసాక్షి): ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్ స్ఫూర్తితో మొదలుపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం నేటికీ మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 410వ వారానికి చేరుకుంది. రాక్ గార్డెన్లో పంచాయతీ పాలకవర్గం, మేకిన్ యువత రెండు గంటలపాటు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను, చెత్త చెదరాన్ని తొలగించారు. గ్రామస్తుల సమిష్టి కృషి, ఐకమత్యానికి అప్పటి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు మంత్రముగ్ధులై గ్రామాన్ని సందర్శించి నిధుల వర్షం కురిపించిన విషయాన్ని సర్పంచ్ గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధిలో అధికారుల ప్రోత్సాహం మరువలేనిదని ఈ సందర్భంగా వారిని సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామీ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కృష్ణ, వేణు, రేఖ నాగరాజు గౌడ్, మాధవి స్వామి,మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కుమ్మర్ల బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

- చింతా ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**సంగారెడ్డి జులై 19 (జనంసాక్షి):** అశాడమాసం సందర్భంగా సంగారెడ్డి ఎఫ్అర్ఎస్ ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించిన కుమ్మర్లు అశాడమాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. ఆనవాయితీగా ఎఫ్అర్ఎస్ ఎల్లమ్మ తల్లికి కుమ్మర్లు తొలి బోనం సమర్పించారు. ఐబి నుండి మొదలుకుని ఎల్లమ్మ గుడి వరకు బోనాలను ఊరేగించారు. ఈ బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ ఆశాడమాసం అత్యంత పవిత్రమైన మాసం అన్నారు. ఆశాడ మాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న ఆచారం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్, విజేందర్ రెడ్డి, ప్రభు గౌడ్, కుమ్మరి సంఘం నాయకుడు సతీష్ కుమ్మరి సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# నాటి బాల్యం.. నేటి అనుబంధం..

- మూడు దశాబ్దాల తర్వాత ఒక్కటైన పూర్వ విద్యార్థులు
- 1993-94 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**పెద్ద శంకరంపేట, జూలై 19 (జనంసాక్షి):** ఆదివారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని సంఘం నీలకంటి సంఘం వేదికగా 1993–94 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యను పూర్తి చేసి దాదాపు 32 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న నాటి విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సందడి చేశారు.ఎన్నో ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, ఆనాటి పాఠశాల రోజుల అనుభూతులను గుర్తు చేసుకున్నారు. తరగతి గదిలోని సరదా సంఘటనలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలు, బాల్యంలోని అల్లరి జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.ఎస్ఎస్సీ అనంతరం జీవిత ప్రయాణంలో వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొని తమ ఉద్యోగ, కుటుంబ, వ్యక్తిగత అనుభవాలను స్నేహితులతో పంచుకున్నారు. కాలం మారినా చిన్ననాటి స్నేహాలు మాత్రం ఎప్పటికీ చెక్కుచెదరవని వారు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బి. నారాయణ సార్.. సంగప్ప.. రాజేశ్వరి మేడం లను ఘనంగా సత్కరించారు..ఈ సందర్భంగా పలువురు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకున్నారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. గురువుల ఆశీస్సులు, ప్రోత్సాహమే తమ ఎదుగుదలకు పునాది అని పేర్కొన్నారు.మూడు దశాబ్దాల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం ప్రతి ఒక్కరిలోనూ ఆనందాన్ని నింపింది. పాత స్నేహాలను మరింత బలోపేతం చేసిన ఈ కలయికను ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా పూర్వ విద్యార్థులు అభివర్ణించారు.

# భవసార క్షత్రియ సమాజ్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ వాదోనే

**సదాశివపేట, జూలై 19(జనంసాక్షి):** సదాశివపేట పట్టణంలోని హాట్కరిపేట శ్రీ భవాని భవసార క్షత్రియ సమాజ్ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ వాదోనే మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన కమిటీ సమావేశంలో సభ్యులందరి ఏకాభిప్రాయంతో పాత కార్యవర్గాన్నే కొనసాగించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ వాదోనే మాట్లాడుతూ తనపై మరోసారి విశ్వాసం ఉంచిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వరుణదేవుడు కరుణచూపాలని ఒగ్గుకథ చెప్పిన రైతులు

**మెదక్ టౌన్, జులై 19 (జనంసాక్షి):** ఎలినినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు ఆవేదన చెందుతుందన్నారు. కమ్ముకుంటున్న కరువు ఛాయలు తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురియాలని మెదక్ పట్టణముకు చెందిన రైతులు వర్షాలు పడాలని ఒగ్గు కథ చెప్పారు. వాగులు, వంకలు, చెరువులు నిండి పొంగిపోర్లి పంటలు సమృద్ధిగా పండాలని మల్లన్న స్వామిని కోరుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో వుండాలని నవాబుపేట మల్లన్న స్వామి ఆలయంలో వరుణ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ తో పాటు కురుమ సంగం సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం.. పోలీసులకు కుమారుడి ఫిర్యాదు



**తెల్కపల్లి, జులై 19, (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన పొలోజు రాజు తన తల్లి పొలోజు పద్మమ్మ అదృశ్యమైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై యం. రమేష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం, పద్మమ్మ (59) కొంతకాలంగా మద్యానికి బానిసైందని, పలు మార్లు మద్యం సేవించడం మానేయాలని చెప్పినా వినలేదని పేర్కొన్నాడు. గతంలో కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లిపోయి రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి వచ్చేదని, ఈ నెల 11వ తేదీన మద్యం సేవించి పడిపోయిన ఆమెను మందలించిన అనంతరం, స్నానం చేయడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బంధువుల ఇళ్లతో పాటు తెలిసిన అన్ని ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎల్‌నినో కమిటీ చైర్మన్‌గా డా. జి చిన్నారెడ్డి నియామకం హర్షణీయం



- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో, జులై 19 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జి.చిన్నారెడ్డిని నియమించడం హర్షించదగిన విషయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులు, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఈ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించడం, జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహించడం ద్వారా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతమైన కార్యాచరణ అమలు అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. డా. జి. చిన్నారెడ్డి గారి అనుభవం, పరిపాలనా దక్షత రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో కమిటీ సమర్థవంతంగా పనిచేసి రైతాంగానికి, ప్రజలకు అండగా నిలుస్తుందని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- **యాగశాలలో స్వామీజీ ఆశీర్వాదం.. శాలువాతో ఘన సన్మానం**

**కల్వకుర్తి, జులై 19,(జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం విష్ణుపంచాయతనం అయుత చండీ అతిరుద్రం, శ్రీసీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం, చతుర్వేద పూర్వక మహాగణపతి,మహాసౌర, సుదర్శన, లక్ష్మీనారాయణ సమేత శ్రీమద్భాగవత 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఆధ్యాత్మిక వైభవంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాయాగంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామీజీ ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఆశీర్వదిస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తిలో ఇటువంటి విశ్వశాంతి మహాయాగాన్ని నిర్వహించడం శుభపరిణామమని, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, కల్వకుర్తి పురపాలక సంఘం అధ్యక్షు



రాలు బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్, నాయకులు సురేందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు,సభ్యులు,నాయకులు,భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి



**ఉర్కొండ, జూలై 19, (జనంసాక్షి);** మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ కూతురు రుద్వికశ్రీ జన్మదిన వేడుకలు కల్వకుర్తిలోని పరిణయం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మహబూబ్నగర్ అధ్యక్షులు మాజీమంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి హాజరై చిన్నారి రిత్వికశ్రీనీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి, మాజీ ఎంపీపి జంగయ్య, గిరినాయక్, జిల్లా, మండల నాయకులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేలోడ్రమ్ సైకిలింగ్ అకాడమీలో ప్రవేశం కొరకు ఎంపికైన బాలబాలికలు



**మక్తల్, జూలై 19 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ ఎల్లమ్మ కుంట కొత్త గార్లపల్లి రోడ్డులో 14 ,15 ,16 సంవత్సరాల బాలురకు సైకిలింగ్ పోటీలను ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, ఉపాధ్యక్షుడు జి .శివకుమార్ ప్రారంభించారు. ఈ పోటీలలో క్రీడా నైపుణ్యతను క్రీడా ప్రతిభను చాటిన విద్యార్థులను ఎంపిక చేసి, ఈనెల 20న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో గల వేలోడ్రమ్ సైకిలింగ్ అకాడమీ లో ప్రవేశం కొరకు, జరుగు సైకిలింగ్ పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని అసమాన క్రీడాన్నే పుణ్యం ప్రదర్శించి రాష్ట్రస్థాయి సైకలింగ్ క్రీడా అకాడమీకి పోటీలకు ఎంపికై పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి, పీఈటీలు, రేణుక, మీనా కుమారి, అమ్రేష్, దామోదర్, స్వప్న, చంద్రకళ, బోయ లలిత, అవంతి, యాదగిరి, బుడ్డప్ప, పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన వార్డు సభ్యులు

- **మృతుడి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత**

గోపాల్‌పేట, జూలై 19: (జనం సాక్షి) కష్టకాలంలో మానవత్వాన్ని చాటుతూ గోపాల్‌పేట మండల కేంద్రానికి చెందిన 2వ వార్డు సభ్యులు దన్వాడ జ్యోతి--నాగరాజు దంపతులు మరోసారి ఆదర్శంగా నిలిచారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పూసల లక్ష్మీనారాయణ (51) కుటుంబాన్ని పరామర్శించిన వారు, దినవారాల కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక క్వింటాల్ (100 కిలోలు) బియ్యాన్ని అందజేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమవంతు కృషి కొనసాగుతుందని తెలిపారు.

వార్డు సభ్యుల సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రావు, టైలర్ వెంకటేష్, కృష్ణ యాదవ్, కొంకలి శివకుమార్, బి. విష్ణు,



నలుబోతుల వెంకటేష్, పూసల లక్ష్మయ్య, బాలరాజు, గోపాల్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారుద.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల నడిగడ్డ,జులై 19 (జనంసాక్షి);** నేడే 20వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం 20వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రస్తుత ఎల్ -నినో పరిస్థితులపై చేపట్టాల్సిన ముందస్తు చర్యల పట్ల జిల్లా ఇన్చార్జ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అధ్యక్షతన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించే సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ద్వారా తమ సమస్యల పరిష్కారానికి వచ్చే జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని తెలియజేశారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మిడ్జిల్, జులై 19 (జనంసాక్షి):**

మండల కేంద్రానికి చెందిన 1994 95 టెన్త్ బ్యాచ్ చెందిన కుడుముల ప్రసాద్ ఇటీవల మరణించడంతో చిన్ననాటి నుండి అతనితో కలిసిమెలిసి చదువుకున్న విద్యార్థులు ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ప్రసాద్ పిల్లల చదువులకై 37 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో స్నేహితులు శ్యామ్ శ్రీధర్ రెడ్డి గన్యా వారి స్నేహితులు పాల్గొనడం జరిగినది

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**తూప్రాన్, జూలై 19(జనంసాక్షి):**

పోతారం గ్రామంలో గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ చేతుల మీదుగా ముయ్యడి మహేష్ గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కును అందజేశారు

ఈ సందర్భంగా సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ మాట్లాడుతూ సీఎం ఆర్ ఎఫ్ పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకుని ఈ పథకం ప్రయోజనాలను పొందాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సహాయం అందేలా కృషి చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద యాదగిరి, మన్నె సురేష్, గ్రామస్థులు మియ్యడి శ్రీనివాస్, పుట్ట కుమార్ పులి పవన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.